ఎల్‌బీనగర్ ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా ముకుందరెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న ముకుంద్‌రెడ్డి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్‌గా పని చేస్తున్న పంకజ బుధవారం నుంచి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆమె స్థానంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న ముకుంద్ రెడ్డిని ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్‌గా నియమిస్తూ గ్రేటర్ కమిషనర్ రొనాల్డ్ రాస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన జోనల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముకుంద్‌రెడ్డి మాట్లాడుతూ, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు.

సీఎంఏ ఫలితాల్లో సత్తా చాటిన మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు

మలక్‌పేట: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్ ఆఫ్ ఇండియా సంస్థ మంగళవారం ప్రకటించిన సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ జోనల్ అడ్మిన్ ఇన్‌చార్జ్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం కాలేజీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ కళాశాలకు చెందిన విద్యార్థులు బి.లక్ష్మీప్రసన్న 573 మార్కులు, బి.ప్రీతమ్‌రెడ్డి 522 మార్కులు, సీహెచ్ ప్రదీప్ 510 మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయనతో పాటు అకడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి, అధ్యాపకులు సత్కరించి అభినందించారు.

అభినందనలు



దిల్‌సుఖ్‌నగర్: రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన సంకేపల్లి సుధీర్‌రెడ్డిని ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ వాసులు మహ్మద్ అహ్మద్, ఎస్‌కే మహమ్మద్, రామాచారి, సోమేశ్వర్‌రావు తదితరులు బుధవారం కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసినందుకు తనను గుర్తించి ఫైనాన్స్ కమిటీలో సభ్యుడిగా నియమించిందని సుధీర్‌రెడ్డి అన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన


దేశభక్తుల వేషధారణలో విద్యార్థులు

చాదర్‌ఘాట్: స్థానిక ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హైస్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్మినార్ మండల ఉప విద్యాశాఖ అధికారి నెహ్రూబాబు, ఎస్సీ కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆనంద్, ఎస్ఐ కృష్ణమోహన్ హాజరయ్యారు. పలువురు చిన్నారులు దేశభక్తులు, రాజకీయ నాయకుల వేషధారణతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నాచం సుధాకర్, ప్రధానోపాధ్యాయురాలు బిల్‌కుస్ ఫాతీమా, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, హనుమాన్లు, రవీందర్‌రావు, ఫాతీమా, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

16 ఆలయాలకు రంగులు, విద్యుత్ దీపాలు

మహేశ్వరం: మహేశ్వరం మండల కేంద్రంలో కొలువైన శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మార్చి 7 నుంచి 11 వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శివగంగ ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబవుతోంది. గత కొన్ని రోజులుగా శివగంగ రాజరాజేశ్వర ఆలయానికి రంగులు వేసి, విద్యుత్ దీపాలు అమర్చి సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. శివగంగ ఆలయం చుట్టూ ఉన్న 16 శివాలయాలతో పాటు ఆలయం పక్కన ఉన్న స్వాగత తోరణానికి రంగులు వేస్తున్నారు. ఆలయ చైర్మన్ అల్లెకుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. ఆలయం చుట్టూ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, రంగుల రాట్నం ఏర్పాటుకు స్థలాలను కేటాయించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఆటోల ద్వారా బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాల పంపిణీ చేసి భక్తులను భారీ ఎత్తున ఉత్సవాలకు తీసుకొచ్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు అందరి సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ అల్లె కుమార్ తెలిపారు.

ప్రమాదబీమా చెక్కు అందజేత

మీర్‌పేట: గ్రామీణ ప్రాంతాలకే కాకుండా పట్టణ ప్రాంత ప్రజలకు కూడా గాయత్రి బ్యాంకు సేవలందించడంలో కీలక పాత్ర పోషించడం అభినందనీయని మీర్‌పేట కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి అన్నారు. గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారు నల్లగొండ ధన్‌రాజ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, బుధవారం ఆయన భార్య జ్యోతికి ప్రమాదబీమా ద్వారా రూ.లక్ష చెక్కును విక్రంరెడ్డి అందజేశారు. ఖాతాదారులకు కనీస డిపాజిట్‌తోనూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రమాదబీమా కల్పించడంపై విక్రంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శాఖ మేనేజర్ యెద్దు శివచంద్రబాబు, సీనియర్ ఆఫీసర్ అల్లి రమేష్, జూనియర్ ఆఫీసర్ ఎల్.శ్రీనివాస్, కార్పొరేటర్ అనిల్‌యాదవ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ పనులు ప్రారంభం

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి 27వ డివిజన్ ప్రగతిహిల్స్ కాలనీ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ భిక్షపతిచారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. ఓపెన్ జిమ్ పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్, రాజు, భాస్కర్, కృష్ణ, రాము, ధన్‌రాజ్, రామకృష్ణ, గోపాల్, భాస్కర్‌చారి, నరేష్ పాల్గొన్నారు.

హస్తినాపురం డివిజన్‌లో ఇళ్ల మధ్య ఉన్న స్క్రాప్ గోడౌన్



స్క్రాప్ గోడౌన్.. జనం పరేషాన్

- ఇళ్ల మధ్య చెత్త గోడౌన్లు
- దుర్వాసన, దోమలతో కాలనీల ప్రజల అవస్థలు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

ఎల్‌బీనగర్: జనావాసాల మధ్య ఉన్న స్క్రాప్ (చెత్త) గోడౌన్ల కారణంగా హస్తినాపురం డివిజన్‌లో పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే ఎండకాలం.. ఏమాత్రం అగ్గిరాజుకున్నా.. పెను ప్రమాదం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో ఇళ్ల మధ్య ఉన్న స్క్రాప్ గోడౌన్లను తొలగించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అధికారులు హడావుడి చేయడం తప్ప.. ఇతర సమయంలో అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శిస్తున్నారు.

వందల సంఖ్యలో గోడౌన్లు...

- ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలోని నాగోలు, కొత్తపేట, మన్సూరాబాద్, హయత్‌నగర్, లింగోజిగూడ, వనస్థలిపురం డివిజన్లలో కనీసం 500లకు పైగా స్క్రాప్ గోడౌన్లు ఉన్నాయి. వీటిలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాగర్‌కాంప్లెక్స్, సాహెబ్‌నగర్, వైదేహీనగర్ తదితర కాలనీలు, హస్తినాపురం డివిజన్ శ్రీరమణకాలనీలోను అధికంగా స్క్రాప్ గోడౌన్లు ఉన్నాయి.
- ఇక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు, ఖాళీ సీసాలు, వేస్ట్ పేపర్‌తోపాటు తుప్పు పట్టిన ఇనుప సామగ్రిని నిల్వ ఉంచుతున్నారు. నెలల కొద్దీ స్క్రాప్‌ను నిల్వ ఉంచడంతో వర్షం నీరు వాటిలోకి చేరి దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది రాత్రి వేళలో తమకు కునుకు కరువు అవుతోందని వాపోతున్నారు.
- ఈ విషయంపై పలుమార్లు ఎల్‌బీనగర్ సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వారు విమర్శిస్తున్నారు.
- గతంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో కాలనీవాసులు స్క్రాప్ గోడౌన్లను ఇక్కడ నుంచి తరలించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ప్రయోజనం లేదని కాలనీల ప్రజలు మండిపడుతున్నారు.
- ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఇక్కడ ఉన్న గోడౌన్లను ఖాళీ చేయించి దోమల బారినుంచి తమను రక్షించాలని కోరుతున్నారు.

నోటీసులు జారీ చేశాం..

ఎల్‌బీనగర్ సర్కిల్–4లో ఉన్న స్క్రాప్ గోడౌన్లకు గతంలోనే నోటీసులు జారీ చేశామని శానిటేషన్ పర్యవేక్షణ అధికారి వెంకటేశ్ తెలిపారు. ఇళ్ల మధ్య ఉన్న గోడౌన్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్‌బీనగర్ సర్కిల్–5లో రెండు మూడు మాత్రమే ఉన్నాయని, వాటిని కూడా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని శానిటేషన్ ఇన్‌చార్జి నీలిమ తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలి: ఏఐఎఫ్‌బీ

నాగోలు: ఎల్‌బీనగర్‌లో సిరీస్ ఫార్మా కంపెనీకి ఆనాటి సర్కార్ కేటాయించిన భూముల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్ బుధవారం ఓ ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటి బహదూర్‌గూడ ప్రస్తుత ఎల్బీనగర్‌లో సిరీస్ (సౌత్ ఇండియా రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్) ఫార్మా కంపెనీకి సర్వే నంబర్ 49/13లో 14 ఎకరాల 31 గుంటల భూమిని ఆనాటి ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. 1987లో ఆ కంపెనీ మందుల తయారీని ప్రారంభించిందని, అయితే, కంపెనీ నుంచి వెలువడే రసాయన జలాల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని 2005లో సిరీస్ ఫార్మాను ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారని తెలిపారు. అయితే, ఖాళీగా ఉన్న ఆ ప్రభుత్వ భూమిలో ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ అక్రమ నిర్మాణం చేపట్టిందన్నారు. రసాయనాలతో కలుషితమైన ఆ భూమిని, భూగర్భ జలాలను పరీక్షించకుండానే అక్కడ చేపట్టిన నిర్మాణాలను అడ్డుకోవడంతో పాటు రూ.500 కోట్ల విలువైన ఆ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎఫ్‌బీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాములు యాదవ్ హెచ్చరించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 13, వంకాయ 23, బెండ 45, పచ్చిమిర్చి 45, కాకర 48, బీర 45, క్యాబేజీ 28, ఫ్రెంచిబీన్స్ 45, క్యారెట్ 19, దొండ 35–45, చిక్కుడు 28–50, గోకర 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 53, ఆలు 21, దోస 19, సొర 11, పొట్ల 18, ఉల్లిగడ్డ 18, చామగడ్డ 50. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎంఎల్ గుప్తా



చైతన్యపురి: గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఎంఎల్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన సంఘం సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి చిదర రమేష్ 2024–25 సంవత్సరానికి ఎంఎల్ గుప్తాను నూతన అధ్యక్షుడిగా ప్రకటించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

చంచల్‌గూడ: యాకుత్‌పురాలోని గుడ్డిబౌలి ప్రాంతంలో నివాసం ఉండే ఓ వ్యక్తి బుధవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మాదన్నపేట ఠాణా పరిధిలో ఈ ఘటన జరిగింది. మృతుడి భార్య నసీమ్‌భాను కథనం ప్రకారం... మృతుడు మహ్మద్ సికిందర్ (42) ప్రైవేట్ ఉద్యోగం చేసేవాడు. నెల రోజుల క్రితం ఉద్యోగం పోవడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. బుధవారం బంధువుల ఇంట్లో సంతాప కార్యక్రమం ఉండటంతో భార్య వెళ్లింది. అర్ధరాత్రి సమయంలో పక్కింటి వారు ఆమెకు ఫోన్ చేసి నీ భర్త ఉరేసుకున్నాడని తెలిపారు. ఉద్యోగం లేకపోవడంతో మనస్తాపానికి గురై సికిందర్ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల మృతులకు నివాళి


దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల మృతులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్లలో అమరులైన వారికి బుధవారం పలువురు ఘన నివాళులర్పించారు. పదేళ్ల క్రితం తీవ్రవాదులు పాల్పడ్డ దుశ్చర్యకు నిరసనగా గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవానీ ప్రవీణ్‌కుమార్, నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వర రావు, రమేష్ ముదిరాజ్, బబ్బూరి ఆనంద్‌గౌడ్, బేరబాలకిషన్, రవిచారి, రవీందర్‌రెడ్డి, యాదశంకర్, విక్కీగౌడ్, విజయలక్ష్మి, హాసిన్, ఉషా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో...

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల మృతులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణ, మనోజ్, గణేష్, కిషోర్, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


అమరులకు నివాళులర్పిస్తున్న బీజేవైఎం నాయకులు

విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలి: గోలి


విజయ సంకల్పయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీజేపీ నేతలు

మన్సూరాబాద్: యాదాద్రిలో మంగళవారం ప్రారంభమైన బీజేపీ విజయ సంకల్ప యాత్ర ఈ నెల 23న ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చేరుకుంటుందని, యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి గోలి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం అద్భుత విజయాలను సాధించిందని, దేశప్రజలంతా మోదీకి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు రథయాత్రలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని బీఎన్‌రెడ్డినగర్‌లో విజయ సంకల్పయాత్ర ప్రారంభమవుతుందని, నాగోలు చౌరస్తాలోని రిలయన్స్ మార్కెట్ వద్ద ముగింపు సమావేశం ఉంటుందన్నారు. ఎల్‌బీనగర్ యాత్రలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొంటారని, యాత్ర నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ గుండా సాగుతుందన్నారు. ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు చింతల సురేందర్‌యాదవ్, కొత్త రవీందర్‌గౌడ్, బండారి భాస్కర్, బండారు శైలజ, కృష్ణవేణి, నాంపల్లి రామేశ్వర్, గంగదాసు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల గైర్హాజర్...

పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన అతి ముఖ్యమైన సమావేశానికి బీజేపీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై పార్టీలోని కార్యకర్తలు, నాయకులు చర్చించుకోవడం కనిపించింది.

డబ్ల్యూపీఐ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి


వర్కర్స్ పార్టీ వార్షికోత్సవ సభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న పాండురంగచారి తదితరులు

నాగోలు: కార్మికులు, కర్షకులకు రాజ్యాధికారమే వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా డబ్ల్యూపీఐ) లక్ష్యమని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగా చారి అన్నారు. డబ్ల్యూపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ప్రథమ వార్షికోత్సవ సభ వాల్ పోస్టర్‌ను బుధవారం ఆయన రాష్ట్ర సహాయ కార్యదర్శి కొప్పు యాదయ్య, మహిళా సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చుక్కల కళావతితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పాండురంగా చారి మాట్లాడుతూ, దేశ రాజధాని ఢిల్లీలో రైతుల ధర్నాలు జరుగుతుంటే వారి సమస్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పట్టించుకోవడం లేదని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కార్మికులు, కర్షకులు ఓటు ద్వారా బీజేపీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, సరైన వసతులు లేక రోగులు అవస్థలు పడుతున్నారని, ముఖ్యమంత్రి వెంటనే ఆసుపత్రుల్లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చి 3న హైదరాబాద్‌లో జరిగే వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా వార్షికోత్సవ సభకు కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు స్వాతి, నాగలక్ష్మి, గోపిక, రాజేశ్వరి, నర్సమ్మ, యాదమ్మ, నాగమణి, సంధ్య, శివ, రమణమ్మ, సంధ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయఢంకా ఖాయం


విలేకరులతో మాట్లాడుతున్న బొంగు వెంకటేష్‌గౌడ్

మన్సూరాబాద్: రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి ఏకగ్రీవంగా ఆమోదింప చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎల్‌బీనగర్‌లో బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలైన బీసీల సమగ్ర కులగణన జరగలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుచేసి కులాల లెక్కలు తీయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో బీసీలు రాజకీయ రంగంలో రాణించలేక పోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రెండు నెలల్లోనే విద్య, ఉద్యోగ, సామాజిక రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నదని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కాంగ్రెస్ విజయఢంకా మోగించడం ఖాయమని తెలిపారు. కేంద్రప్రభుత్వం కళ్లు తెరచి దేశమంతా కులగణన చేపట్టి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ ఖాజామియా, మారెపల్లి కుమార్, మండల భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి పాటుపడిన సుధీర్‌కుమార్


సుధీర్ కుమార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చైతన్యపురి: మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే పుంజాల సుధీర్‌కుమార్ 64వ జయంతి వేడుకలను అనంతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పీ అండ్ టీ కాలనీ చౌరస్తాలో బుధవారం నిర్వహించారు. సుధీర్‌కుమార్ విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిషలు పాటుపడిన వ్యక్తి సుధీర్‌కుమార్ అని కొనియాడారు. మలక్‌పేట నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుటం పురుషోత్తం రావు, నాయకులు కోట్ల శ్రీనివాస్‌పటేల్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, బద్దుల వెంకటేష్‌యాదవ్, లక్ష్మణ్, పులిపాటి త్రివేది, తోట రాజు పటేల్, క్రాంతి, నాగరాజు, కాసాని వేణుగౌడ్, విగ్నేష్, ఆకుల ప్రవీణ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయంలో అన్నదానం

సైదాబాద్: మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే, దివంగత సుధీర్‌కుమార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మలక్‌పేట నియోజకవర్గం బీ–బ్లాక్ ప్రెసిడెంట్ మదన్‌బాబు అన్నారు. బుధవారం సుధీర్‌కుమార్ జయంతి సందర్భంగా ఐఎస్‌సదన్ డివిజన్ శ్రీలక్ష్మీనగర్ కాలనీలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహించిన మదన్‌బాబు

ఘనంగా ఆలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు



సీతా రామచంద్రస్వామి వారికి జలాభిషేకం చేస్తున్న భక్తులు

చంపాపేట: డివిజన్ పరిధి నిర్మలానగర్ కాలనీలో గల శ్రీప్రసన్నాంజనేయ, శివ, సీతారామచంద్రస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, తాగునీరు వంటి ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. వేద పండితులు భాస్కర శర్మ, రాంప్రసాద్ శర్మ సంయుక్త ఆధ్వర్యంలో సీతా రామచంద్రస్వామివారి మండప పూజ, కలశాభిషేకం, పూర్ణాహుతి, బలిహరణం వంటివి నిర్వహించారు. పరిసర కాలనీవాసులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, జగన్‌గుప్తా, రాంరెడ్డి, రవీంద్రనాథ్, మాధవరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసగౌడ్, అనంతరెడ్డి, ధనుంజయగుప్తా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాలను ప్రోత్సహించాలి

హస్తినాపురం: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారు అత్యున్నత స్థాయికి చేరుకొనేలా ప్రోత్సహించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని అనుపమానగర్ కాలనీలోని వేదాది స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమానికి బుధవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ, క్రీడలు, సృజనాత్మకతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు 50 రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారని పాఠశాల కరస్పాండెంట్ సంకల్ప శుక్లా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ దీపా, సురేష్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



చిక్కడపల్లి: గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ నెల 15న బాగ్‌లింగంపల్లి అంబేడ్కర్ కళాశాల వద్ద వ్యక్తి(60) అపస్మారక స్థితిలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు అక్కడికి వచ్చి చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు వైద్యులు బుధవారం తెలిపారని ఎస్ఐ మౌనిక, ఏఎస్ఐ వెంకటకుమార్‌లు పేర్కొన్నారు. వృద్ధుడి వివరాలు తెలిస్తే 8712660166, 8179564455 నంబర్లలో సంప్రదించాలని వారు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
G.O.P. No.12 OF 2024

Between:-
Smt. Poleboina Varalakshmi ...Petitioner
AND
All Concerned ...Respondent

NOTICE

To
All Concerned
Please take notice that the above named Petitioner filed Petition under Section 8 (2) of The Hindu Minority and Guardianship Act. 1956 R/w. Section 29 of Indian Guardian and wards Act, the petitioner is the Natural Guardian of minor's children by name Kum. Poleboina Shesha Dhatri Yadav and Poleboina Naga Jai Yadav and permit her to sale the suit schedule property to the respective buyer and receive the valid sale consideration from the prospective buyer by executing the sale deed on behalf of minor daughter and son with respect to the suit mentioned schedule property i.e. All that the house bearing Municipal no. 1-5-440/A, on part of plot No. 40 (East Portion), admeasuring 116 sq. yards, or 96.97 sq. meters, plinth area 750 sft. With R.C.C., in sy.no. 44, Situated at Block no. 6, Phanigiri Colony, Kothapet Village, under GHMC L.B. Nagar, Uppal Mandal, Medchal-Malkajgiri Dist., Telangana State and bounded by: North: Part of Plot No. 40 (Eastern Portion), South: 30 feet wide Road, East: Neighbor's property, West: Plot No.40 (Western Portion), the Hon'ble Court was pleased to order for publication of this notice to all concerned and the matter is posted to 06.03.2024 at 10.30 AM and therefore if anyone have any objections shall appear before the Hon'ble Court either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence this notice.

BY ORDER OF THE HON'BLE COURT
Sd/- Lamba Krishna, Advocate
Kothapet, Hyd. Cell: 9346724744